# అప్పన్న దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం


## - ప్రహ్లాద మండపం స్వాధీనం చేసుకోండి - ప్రభుత్వ సహకారంతో దేవస్థానం భూములు పరిరక్షణ సాధ్యం - ఈవో జే వెంకట్రావుకు గంట్ల సత్కారం వినతి - సానుకూలంగా స్పందించిన ఈవో



**విశాఖ: సింహాచలం, (రాజధాని వార్తలు):** సింహాచలం దేవస్థానంకు నూతన ఈవోగా నియమితులైన జె.వెంకటరావును గురువారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కొండ దిగువన కార్యాలయంలో ఈవోను కలుసుకున్న అనంతరం దేవస్థానంకు చెందిన పలు అంశాలకు సంబంధించి గంట్ల శ్రీనుబాబు చర్చించారు. నగరంలోని జగదాంబ జంక్షన్‌లో ప్రహ్లాద కళ్యాణ మండపం స్వాధీనానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని నూతన ఈవోను కోరారు. గతంలో ఇదే అంశంపై తాను పలు సందర్భాల్లో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వంలో ఇతర పెద్దల దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. అయితే సుదీర్ఘకాలం నుంచి సిఐఎస్ఎఫ్ ఆ మండపం ఖాళీ చేయక పోవడం వల్ల దేవస్థానంకు పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోయిందని ఈవోకు వివరించారు. గతంలోనే 7.22 కోట్లు అద్దె చెల్లించాలని. ఇప్పుడు ఆ మొత్తం మరింత పెరిగి ఉంటుందన్నారు. కాబట్టి కళ్యాణ మండపం అద్దె మొత్తంతో పాటు పూర్తిగా స్వాధీనానికి ప్రయత్నించాలని కోరారు. అలాగే సింహాచలం దేవస్థానంకు చెందిన మధురవాడతో పాటు పలు ప్రాంతాల్లో భూములు పరిరక్షణకు కృషి చేయాలని విన్నవించారు. సింహాచలం దేవస్థానం అభివృద్ధికి తమ పరిధి మేరకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అయితే ఆయా అంశాలపై ఈవో వెంకట్రావు సానుకూలంగా స్పందించినట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. ఇప్పటికే కొన్ని అంశాలు తమ సిబ్బంది ద్వారా తెలుసుకున్నట్లు చెప్పారు. కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. తొలుత నూతన ఈవో వెంకటరావును గంట్ల శ్రీనుబాబు బాబు ఘనంగా సత్కరించారు.

# విశాఖ దక్షిణ నియోజకవర్గంలో భక్తి సందడి

## - ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా పులిహోర పంపిణీ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ దక్షిణ నియో జకవర్గం ఇంచార్జి కే.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో 31వ వార్డులో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా గురువారం భక్తులకు పులిహోర పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ప్రత్యేక పూజలు, హారతులతో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు ప్రసాదంగా పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సేవాభావంతో నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరి వెంకటరావు, వెంకటేష్, సత్యనారాయణ, పరమేష్ & కుమారులు, పార్టీ కార్యకర్తలు మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. జాతర వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

# ఎల్లమాంబ అమ్మవారిని దర్శించుకున్న సిరమ్మ





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని సంగీత కళాశాల ధరి, రంజనీ థియేటర్ ఎదురుగా వెంచేసియున్న శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి మహోత్సవాల్లో భాగంగా శ్రీ ఎల్లమాంబా సేవా సంఘం కమిటీ సభ్యులు ప్రసాద్, రమణ, సత్తిబాబుల ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గురువారం శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారును దర్శించి పట్టు వస్త్రములను సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.

ముందుగా కమిటీ సభ్యులు, ఆలయ పూజారి ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం గుడి పూజారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ట్రాఫిక్‌పై సీఎం సమీక్షించాలి : అసెంబ్లీలో గంటా



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ట్రాఫిక్ సమస్య పరి ష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ సీఆర్డీఏ మాదిరిగా ప్రతి వారం విశాఖ ట్రాఫిక్‌పై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష జరపాలని సూచించారు. జూన్ 26న భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత ట్రాఫిక్ సమస్య మరింత జటిలం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా మెట్రో, కోస్టల్ కారిడార్, ఫ్లయ్ ఓవర్లు ప్రతిపాదించినప్పటికీ, వాటి నిర్మాణాల్లో ఎలాంటి పురోగతి లేదన్నారు. విశాఖలో 30 ఏళ్ల క్రితం రోడ్లు విస్తరించగా, వాహనాల సంఖ్య 5 రెట్లు పెరిగిందని తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ సహా ఐటీ, టూరిజం ప్రాజెక్టులు ఏర్పాటు కానున్న నేపథ్యంలో రాబోయే 4-5 ఏళ్లలో లక్ష మంది ఉద్యోగులు విశాఖ వస్తారని, ఆ స్థాయిలో వాహనాలు పెరిగితే ట్రాఫిక్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని పేర్కొన్నారు.

# సెల్లార్ ఫ్లోర్లలో ఆక్రమణల తొలగింపులు

## - సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలి - జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/ స్టిల్ట్ ఫ్లోర్‌లలో వ్యాపారాలకు వినియోగి స్తున్న 11 ఆక్రమణలను 25, 26వ తేదీలలో తొలగించడం జరిగిందని, సెల్లార్ ఫ్లోర్లను ఆక్రమించిన వ్యాపారస్తులు స్వచ్ఛం దంగా వెంటనే తొలగించుకోవాలని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్‌రావు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనా లను పార్కింగ్ చేస్తున్నందువలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్లలో సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఇప్పటికే ప్రారంభమైన ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా మధురవాడ, నార్త్, ఈస్ట్, వెస్ట్, గాజువాక, అనకాపల్లి జోనులలో 11 సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా మధురవాడ 8వ వార్డులో మిధిలాపురి కాలనీ వద్ద ఒక ఆక్రమణ, నార్త్ జోనులో 14వ వార్డులో సీతమ్మధార వద్ద గోడౌన్, 43వ వార్డులో దొండపర్తి వద్ద ఒక ఆక్రమణ, వెస్ట్ జోనులో 90వ వార్డులో ఎన్.ఎ.డి. జంక్షన్ వద్ద ఒక ఆక్రమణ, ఈస్ట్ జోనులో 15వ వార్డులో ఇసుకతోట వద్ద కృష్ణ మందిర్ ఎదురుగా ఒక ఆక్రమణ, 13వ వార్డులో దారపాలెం వద్ద ఒక ఆక్రమణ, గాజువాక జోనులో 67వ వార్డులో గాజువాక మెయిన్ రోడ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వద్ద స్టోరేజ్ మెటీరియల్ ను, సౌందర్య వద్ద స్టోరేజ్ మెటీరియల్ ను, అనకాపల్లి జోనులో 82 వ వార్డులో ~ప్రాచీ= కాంప్లెక్స్, వీ=ా ఆఫీసు రోడ్ వద్ద ఒక షాపును, పూడిమరక రోడ్డు వద్ద రెండు ఆక్రమణలు తొలగించడం జరిగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. నగరంలో ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా సెల్లార్/ స్టిల్ట్ ఫ్లోర్‌ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన "ఉద్యమి" సభ్యత్వ కార్యక్రమం

## - పి.ఎ.సి సభ్యురాలు పడాల అరుణ





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనసేన సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు గజపతినగరంలో జనసేన సభ్యత్వ కార్యక్రమం జరిగిందని జనసేన రాష్ట్ర పిఎసి సభ్యురాలు పడాల అరుణ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిఎసి సభ్యురాలు, మాజీ మంత్రివర్యులు పడాల అరుణ, గజపతినగరం జనసేన పార్టీ పి ఓ సి మరాపు సురేష్‌లు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా "ఉద్యమి" సభ్యత్వ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందని విలేకరులకు తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే జనసేన పార్టీలో ఉన్న వారు కూడా వారి సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవడం జరిగిందని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ పాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత, మహిళలు, పెద్దవాళ్లు పెద్ద ఎత్తున కొత్తగా పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, జనసేన రాష్ట్ర పిఎసి సభ్యురాలు పడాల అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాథం, మండల అధ్యక్షులు అప్పారావు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి మామిడి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మండల లక్ష్మీనాయుడు, నీటి సంఘం డైరెక్టర్ తాళ్లపూడి త్రివేది, సారిక మురళి, ప్రవీణ్, కర్రీ సత్యనారాయణ, తాళ్లపూడి కృష్ణ, లండ గౌడ్ నాయుడు, తిరుపతి, తాళ్లపూడి మౌనిక, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు



**గూడూరు, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ చేపట్టిన మెంబర్ షిప్ టూ లీడర్ షిప్ ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధి నేత, ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌ.కొణెదల పవన్ కళ్యాణ్ పార్టీని బలోపేతం చేసేందుకు త్రిశూల వ్యూహాన్ని రచించారని, అందులో భాగంగా ప్రతీ సభ్యున్ని నాయకునిగా తీర్చిదిద్ది పార్టీకి పటిష్టమైన నాయకత్వాన్ని అందించాలని సంకల్పించారని అన్నారు. ఉద్యమి, సాధక్, ప్రధాతల ద్వారా పార్టీకి అదనపు బలాన్ని సమకూర్చేందుకు పవన్ కళ్యాణ్ అడుగులు ముందుకు వేస్తున్నారని ఉద్యమం సాగించే వారే ఉద్యమి, అటువంటి ఉద్యమిల నుండే నాయకుల ఆవిర్భావం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అధికారంలో ఉండి కూడా తన సొమ్ము కోట్లాది రూపాయలను ప్రజా సంక్షేమం కోసం వినియోగించే గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అటువంటి నాయకుని, నాయకత్వంలో పనిచేయడం ఓ వరమని అన్నారు. మెంబర్ షిప్ డ్రైవ్ జరిగే రెండు వారాలు కీలకమైనవని అన్నారు. జనసైనికులు, వీర మహిళలు, సాధక్‌లు కలసికట్టుగా ముందుకు సాగి, గత ఏడాది కంటే ఎక్కువ సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పిఓసీ మోహన్ మాట్లాడుతూ జెన్-జీ తరం అందరూ జనసేనలో ఉద్యమిలుగా ఉద్యమించే విధంగా, వారికి సభ్యత్వాలను కల్పించాలన్నారు. కార్యకర్తకు ప్రమాదాల వల్ల కష్టం కలిగినా, వారి కుటుంబాలకు నష్టం వాటిల్లినా ఆదుకునేందుకు రూపొందించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం వలన సంఘంలో గౌరవం, కుటుంబంలో భద్రత లభిస్తాయని అన్నారు. జనసేన పార్టీపై అభిమానం, పవన్ కళ్యాణ్ పట్ల ప్రేమ, పార్టీ సిద్ధాంతంల మీద గౌరవం ఉన్న వారిని ఉద్యమిలుగా నమోదు చేయాలని అన్నారు. గూడూరు నియోజకవర్గం నుంచి గౌరవప్రదమైన సభ్య త్వాల సంఖ్యను నమోదు చేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులైన ప్రతీ ఒక్కరికీ ఉద్యమిగా సభ్యత్వాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యనమల విజయ్, నాగార్జున, వంశీ కృష్ణ, నవీన్ రాజు, వసంత్, మనోజ్, భార్గవ్, జస్వంత్, వీతేష్, మణి, వీరమహిళలు తులసి, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ కీలక పాత్ర పోషించాలి

## - జిల్లా ఆవిర్భావం తర్వాత మొట్టమొదటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం





**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా ఏర్పడిన తరువాత మొట్ట మొదటిగా జిల్లా చరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా నిలిచేలా వినియోగదారుల వ్యవహా రాలు, ఆహార పౌర సరఫరాల జిల్లా పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీ ఏర్పాటు కావడం ఆహార భద్రత లక్షిత వర్గాలకు ఎంతో గర్వకార ణమని జిల్లా జాయింట్ కలెక్టర్, కమిటీ ఉపాధ్యక్షులు టి నిశాంతి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో వినియోగదారుల వ్యవహారాల ఆహార పౌరసరఫరాల జిల్లా పౌర సరఫరా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మొట్టమొదటి సమావేశం కమిటీ ఉపాధ్యక్షులు టి నిశాంతి అధ్యక్షతన పౌరసరఫరాల శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కేవలం సమీక్ష సమా వేశంలో మాత్రమే కాకుండా రోజువారీ పనితీరులో కూడా అం దరూ కట్టుబడి పనిచేయాలని వ్యవస్థ మెరుగుదలకు సభ్యుల సూచనలు సలహాలు అవసరమని ఆమె కమిటీ సభ్యులకు పిలుపు నిచ్చారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాల పంపిణీ, నాణ్యతా తనిఖీలు, సామాజిక తనిఖీలు నిర్వహించడంతో పాటు ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో ఏర్పడిన ఈ కమిటీలు, డివిజన్ చౌకధరల దుకాణాల స్థాయిలో తనిఖీలు పర్యవేక్షణ ద్వారా బలోపేతం కాబడి లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చర్యలు చేపడుతూ పథక ఆశయాలను నెరవేర్చాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, నిర్వహణ, ఫిర్యా దుల పరిష్కారంలో ఆలస్యం వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట మైన పర్యవేక్షణ వ్యవస్థను చేపట్టాలన్నారు. గ్రామీణ చౌక ధరల దుకాణాలలో సర్పంచ్‌లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు చైర్మన్‌లుగా వ్యవహరించి, రెగ్యులర్ తనిఖీలు నిర్వహించా లన్నారు. అంగన్‌వాడీలు, పోషకాహార కేంద్రాల్లో బరువు తక్కువ పిల్లలు, గర్భిణులకు కోడిగుడ్లు, పౌష్టికాహారం సరిగ్గా అందేలా మానిటరింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, వసతి గృహాలలో పోర్టిఫైడ్ రైస్ సరఫరా చేస్తూ విద్యార్థుల పోషక విలువలను మెరుగుపరచాలన్నారు. లోపాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ మాట్లాడుతూ తొలి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆహార భద్రతపై సుహృ ద్భావ వాతావరణంలో ఫలవంతమైన చర్చ జరిగిందన్నారు. సాంకేతికతను ఉపయోగించి పిడిఎస్ డేటాను డిజిటల్‌గా ట్రాక్ చేయాలన్నారు. ఈ చట్టం విజయవంతం కావాలంటే అందరి సహకారం అవసరమని సభ్యుల అభిప్రాయాలు సూచనలు తెలియజేస్తూ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కమిటీ ముందడగు వేయాలన్నారు. ఆహార భద్రత చట్టం అమలులో పిడిఎస్ వ్యవస్థలో లీకేజీలు, నాణ్యతా సమస్యలు, లోపాల పట్ల కమిటీ కఠినంగా వ్యవహరిస్తూ పేదల సంక్షేమాన్ని కాపాడాల న్నారు. రేషన్ దుకాణాల పనితీరు, సరుకు పంపిణీ స్థితి బయో మెట్రిక్ ఆధారిత సరఫరా వ్యవస్థ (ఈ-పి ఓ ఎస్) అమలు పరిస్థితి, కార్డుదారులకు సరుకులు సమయానికి అందుతున్నాయా లేదా అనే అంశం, డూప్లికేట్ కార్డుల నిరోధంపై కమిటీ సభ్యులు నిఘా ఉంచాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పర్యవేక్షణ, నిల్వదారులపై ఆకస్మిక తనిఖీలు, అధిక ధరల వసూలు, అక్రమ నిల్వలపై చర్యలు గైకొనాలన్నారు. నాణ్యత నియంత్రణ ఆహార భద్రత సరఫరా చేస్తున్న ధాన్యం ఇతర వస్తువుల నాణ్యతపై దృష్టి పెట్టాలన్నారు. అవసరమైతే నమూనాలు సేకరించి ప్రయోగ శాలకు పంపాలన్నారు. ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, ఆన్‌లైన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలన్నారు. ఎమ్మెల్సీ కె సూర్యనారాయణరావు ప్రసంగిస్తూ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ తూనికలు కొలతలు అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ ఆహార కల్తీకి, తూనికలలో వ్యత్యాసాలకు తావు లేకుండా కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కేంద్ర పాలిత ప్రాం తం నుండి పెట్రోలియం ఉత్పత్తులు అక్రమ రవాణాను నిరోధిం చాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరల వసూలు, నాణ్యత లోపాలపై కఠిన చర్యలు కఠిన చర్యలు తీసుకునే దిశగా ముంద డుగు వేయాలని కమిటీ సభ్యులు ముక్తకంఠంతో అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై పి శ్రీనివాస్, సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, ఎంపీటీసీ మట్ట శైలజ బి ఎస్ వి ప్రసాద్, అడపా వెంకటరమణ, అరిగెల వెంకట రామా రావు, జి రవికుమార్, జంగా బాబురావు, తూనికలు కొలతల అధికారి మోహన్, ఆహార భద్రతాధికారి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అదనపు ఆదాయానికి పాడి పరిశ్రమ తోడ్పాటు



**కాజులూరు, (రాజధాని వార్తలు):** రైతులు ఆర్థిక అభివృద్ధికి పాడి పరిశ్రమ తోడ్పటునందిస్తుందని కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ఏ డాక్టర్ కొలా కృష్ణమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కాజులూరు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యశాల ప్రాంగణంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడి ఏ డాక్టర్ కొలా కృష్ణమూర్తి సూచనలతో రైతుల అదనపు ఆదాయానికి పాడి పరిశ్రమ బాట వేస్తుందన్నారు. రైతుల ఆర్థిక స్థిరత్వానికి పంటలతో పాటు పాడి పరిశ్రమ కూడా బలమైన ఆధారం అవుతుందన్నారు. పాడి పరిశ్రమ ద్వారా ప్రతిరోజూ నగదు ప్రవాహం లభిస్తుందని, రైతులు పాల ఉత్పత్తితో పాటు లేగ దూడల పెంపకంపై దృష్టి సారిస్తే అదనపు ఆదాయం పొందవ చ్చని ఆయన అన్నారు. రైతులు ఆధునిక పద్ధతుల్లో పశుసంవర్ధ కాన్ని అభివృద్ధి చేసుకోవాలని, మంచి జాతి దూడలను ఎంపిక చేసుకుని పెంపకం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పశుసంవర్ధక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా "గోకులం" కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన పశువుల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మంచి లేగ దూడల పెంపకం ద్వారా భవిష్యత్తులో అధిక పాలు ఉత్పత్తి చేసే ఆవులను తయారు చేసు కోవచ్చని వివరించారు. పశువుల పోషణ, టీకాలు, ఆరోగ్య పరి రక్షణ అంశాల్లో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ లేగ దూడలను పెంచిన రైతులకు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులు రైతుల్లో పోటీ భావన పెంచి, నాణ్యమైన పశుసంవర్ధకానికి దోహదపడ తాయని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులు పంటలతో పాటు పాడి పరిశ్రమను అనుబంధ వృత్తిగా చేపట్టడం ద్వారా ఆదాయ వనరులు విస్తరించుకోవచ్చని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడు తుందని జెడిఎ తెలిపారు. ఈ లేగదూడల ప్రదర్శ నలో 54 లేగ దూడలు ప్రదర్శించగా ఉత్తమమైన లేగ దూడల యజమానులకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డిబిఆర్ అంబేద్కర్, డియల్డిఎ డిడి కాంతారావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సిహెచ్ శ్రీరామ్, వెటర్నరీ వైద్యాధికారులు సుధీర్, కళ్యాణి, జాన్ పాల్, స్థానిక సహకార సంఘ అధ్యక్షుడు యాళ్ల వెంకటరమణ, మాజీ ఎంపీపీ కృష్ణారావు, నీటి సంఘం అధ్యక్షుడు యాళ్ళ సత్యనారాయణ, ఆత్మ డైరెక్టర్ వెలుగుబంట్ల శ్రీనివాసరావు, కూటమి నాయకులు యాళ్ళ రవి, చోడిశెట్టి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున పాడి రైతులు పాల్గొన్నారు.

# గోదావరి మెడికల్ వ్యర్థాల పోటు...! - గోదావరికి వీడని కాలుష్యం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణంలోని గోదా వరి కాలువకు కాలుష్యపు పోటు తప్పడం లేదు. ప్రజలు, రైతులు ఎంత కాలంగా మొర పెడుతున్నా అధికారులెవరూ పట్టించుకోక పోవడంతో పలు పరిశ్రమల యజమానులు మరీ రెచ్చిపోతు న్నారు. అది చాలదంటూ ప్రస్తుతం ఆసుపత్రి వ్యర్థాలు అంటే ఉపయోగించిన సిరంజీలు, ఇంజక్షన్ వ్యర్థాలు కూడా గోదావరి కాలువలో కలుస్తున్నాయి. గురువారం సాయంత్రం ఎవరో ఆసుపత్రిలో వాడిన ఈ వ్యర్థలను స్థానిక రైలు గేటు ఎదురుగా ఉన్న గోదావరి కాలువలో పడవేశారు. దానితో గోదావరి కాలువలోని జలాలు మరింతగా కాలుష్యానికి గురవుతున్నాయి.

**త్రాగునీటి ఆధారం ఇదే :**

కాకినాడ జిల్లాలోని ప్రధాన పట్టణాలైన కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం పట్టణాల ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ప్రధాన వనరుగా, పశువులకు, పక్షులకు కూడా త్రాగునీరుగా ఈ గోదావరి జాలాలే ఉన్నాయి. ఇప్పటికే ద్వారపూడి కెనాల్ రోడ్డును ఆనుకుని ఉన్న పలు గ్రామాలకు చెందిన పరిశ్రమల నుంచి వ్యర్థ జలాలు యాదేచ్ఛగా ఈ గోదావరి కాలువలోనే కలుస్తూ స్వచ్ఛమైన జలాలు కలుషితమవుతున్నాయి. దీనితోనే ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళనకు లోనవుతుండగా ప్రస్తుతం మెడికల్ వ్యర్థాలు ఈ జాబితాలోకి వచ్చి చేరుతున్నాయి. వాస్తవా నికి మెడికల్ వ్యర్థాలను ఆసుపత్రుల యాజమాన్యాలు గొయ్యి తవ్వి పాతి పెట్టాల్సి ఉంది. అలాగాక ఇలా విచక్షణారహితంగా మెడికల్ వ్యర్థాలు గోదావరి కాలువలో వేయడం బాధాకరం. గోదావరి జలాల్లో కలిసిన ఈ వ్యర్థాలు ఒకేచోట ఉండకుండా జలాల ప్రవాహ తాకిడికి ఆ ప్రక్కకు, ఈ ప్రక్కకు చేదిరిపోయే అవకాశం ఉంది. కాగా ఈ గోదావరి కాలువలో భక్తులు పవిత్ర స్నానాలను ఆచరించడం, పశువులు జలాలు త్రాగేందుకు కాలువ లోనికి దిగడం, ఎవరైనా గోదావరిలో ప్రమాదవశాత్తు గల్లంతు అయితే వారిని గాలించేందుకు గజ ఈతగాళ్లు గోదావరి కాలువ లోకి దిగడం జరుగుతూ వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఇలా మెడికల్ వ్యర్థాలు అయిన వాడిన సిరంజీలు పడవేస్తే గోదావరి జలాలు తీవ్ర స్థితిలో కలుషితం అవడంతో పాటు కాలువలో దిగిన భక్తులు, ప్రజలు, పశువులకు హాని కలిగే అవకాశం ఉంది. కాబట్టి అధికారులు తక్షణం స్పందించి మెడికల్ వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా గోదావరి కాలువలో ఏ వ్యర్థాలు కలవకుండా చూడాలని రైతులు, భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు...పాల శాంపిల్స్ సేకరణ



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఐదుగురు మృతి చెందిన ఘటనపై సామర్లకోట పట్టణంలో గురువారం పాల కేంద్రాలను కాకినాడ జిల్లా ఆహార భద్రత అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమీల ఆదేశాలతో ఫుడ్ సేఫ్టీ అధికారి సుబ్బా రావు, ఇతర అధికారులు సామర్లకోట పట్టణంలోని విగ్నేశ్వర థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీనివాస పాలకేంద్రాన్ని, పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలోని ఒక పాలకేం ద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సేకరిస్తున్న పాల నుంచి సాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా అధికారి సుబ్బారావు మాట్లాడుతూ రాజమండ్రిలో తలెత్తిన కల్తీ పాలు నేపథ్యంలో కాకినాడ, సామర్ల కోట, పెద్దాపురం మండలాల్లో గత రెండు రోజులుగా పాల కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. దానిలో భాగంగానే స్థానికంగా శాంపిల్స్ సేకరించామని, వాటిని పరీక్షల నిమిత్తం లేబొ రేటరీకి పంపించనున్నట్టు చెప్పారు. వాటి రిపోర్టు వచ్చిన తర్వాత ఏదైనా కల్తీ జరిగినట్టు తెలిస్తే పాలు విక్రయిస్తున్న యజ మానులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అలాగే ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లలో ఉన్న పాల తయారీ కేంద్రాలను తరచుగా తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. అవి పాల శీతలీ కేంద్రాలుగా పనిచేస్తు న్నందున వాటిలో పాలకల్తీ సందర్భాలు సుమారుగా బయట పడలేదన్నారు. అవకాశాన్ని బట్టి ఆ పరిశ్రమల్లో కూడా తనిఖీలు జరపను న్నట్టు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సామర్లకోట పాలకేంద్రం నుంచి నాలుగు శాంపిల్స్‌ను అధికారులు సేకరిం చగా వాటిని ల్యాబ్‌కు పంపించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ఇంకా ఫుడ్ సేఫ్టీ అధికారులు లక్ష్మక్క, సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**కాజులూరు, (రాజధాని వార్తలు):** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో కాకినాడలోని ఏఎంజి స్కూల్‌లో 10వ తర గతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పరీక్షల రైటింగ్ ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్య క్షులు అలై. యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి, ఆత్మ విశ్వాసంతో పరీక్షలను ఎదుర్కోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. ముఖ్య అతిథి పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు చందన సోబ్బవరపు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఆమె ఏ.పి.జె. అబ్దుల్ కాలమ్ జీవితాన్ని ఉదాహ రణగా చూపిస్తూ కష్టపడి పనిచేస్తే, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని వివరించారు. పెద్ద కలలు కనాలి, వాటిని నిజం చేసుకోవడానికి పట్టుదలతో శ్రమించాలి అని సూచించారు. క్లబ్ ఉపాధ్యక్షులు అలై. యడవిల్లి మురళీధర్ పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలో వివిధ ఉదాహరణలతో వివరించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ప్రతి ఒక్కరికి ఒక లక్ష్యం ఉండాలి, ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. క్లబ్ వ్యవస్థాపకుడు అలై. దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ ఇవి చిన్న కానుకలే అయినప్ప టికీ వాటితో పాటు మా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మెట్టు అని, కష్టపడి చదివి ధైర్యంగా, నమ్మకంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలను భయపడకూ దదని, అవి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరడానికి మెట్టుల వంటివని పేర్కొన్నారు. అలాగే అలై. కొవ్వూరి మునిరెడ్డి, అలై. ఆర్.రవిశం కర్ పట్నాయక్ మరియు అలై. సతీష్ నంబూరి విద్యార్థులను ప్రేరేపించినట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అలై. ఈశ్వరి మనోహర్ మలాది, అలై. శ్రీలక్ష్మి, అలై. పి.విజయలక్ష్మి, అలై. మృణాల్ వర్మ మలాది, నంబూరి సత్యదేవి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు కె.శ్రీను, ఎం. సునిధి, జె.కమల కుమారి, ఎన్. సుబ్రహ్మణ్యం, పి.మధుబాబు కార్యక్రమానికి సహ కరించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులందరూ ఘన విజయం సాధించాలని కార్యక్రమం చివరలో ఆకాంక్షించారు.

# బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల నిరసన

## - బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** కులం అంటే ఏమిటో తెలియని పసి వయస్సు.. దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు... గుడిలోకి అమ్మతో కలిసి అడుగు పెట్టిందని పాలు తాగే పసిబి డ్డను మానవత్వం మరచి హతమార్చిన కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం రాత్రి అమలా పురం గడియార స్తంభం సెంటర్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్‌లో జరిగిన దుర్ఘటనను నిరసిస్తూ పసికందు బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. రెండు నెలల పసికందును హతమార్చిన దుర్మార్గు లను కఠినంగా శిక్షించాలని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తాలూకా రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో పలువురు వక్తలు మాట్లాడుతూ రజకులను ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన ర్యాలీకి చెయ్యేటి కిరణ్ కుమార్ నాయకత్వం వహించగా రజక సంఘ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపల్లి బుజ్జి, రజక సంఘ జిల్లా అధ్యక్షుడు ముంజవరపు వాసు, ఉప్పలగుప్తం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**కరప, (రాజధాని వార్తలు):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయనున్నట్లు కరప మండల అభివృద్ధి అధికారి జటావల్లభుల శ్రీనివాస్ తెలిపారు. మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో, ఫిబ్రవరి 28వ తేదీ శనివారం పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కరప మండలంలో 11138 మంది పింఛన్‌దారులకు, రూ.4.22 కోట్ల శనివారం 28వ తేదీ సచివాలయ సిబ్బంది పెన్షన్ లబ్దిదారుల నివాసా లకు వెళ్లి నేరుగా పెన్షన్లను అందజేస్తారని, కావున అన్ని పెన్షన్ లబ్ధిదారులు ఆ రోజు తమ నివాసాల్లో అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. అందుబాటులో లేని పెన్షన్‌దారులకు సోమ వారం రెండవ తేదీ అందజేస్తారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశిం చిన విధంగా లబ్దిదారులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ల పంపిణీ పూర్తి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

# సంపాదకీయం

## పాపం ఒకరిది... ప్రాయశ్చిత్తం మరొకరిది!

చేదు అనుభవాలు నేర్పిన గుణపాఠాలు భవిష్యత్తులో మంచి అడుగులు వేయటానికి తోడ్పడాలని అనుకుంటాం. ఆ అవసరం లేనట్లుగా ఒక వ్యక్తి వ్యవహరిస్తే జరిగే నష్టం పరిమితంగానే ఉంటుంది. కానీ ఒక దేశం అలా వ్యవహరిస్తే జరిగే నష్టం ఇంతా అంతా అని చెప్పలేం. అందులోనూ అమెరికాలాంటి అగ్రరాజ్యమే అలా ప్రవర్తిస్తే చెల్లించే మూల్యం భారీగా ఉంటుంది. ఇరాన్‌పై దాడి చేయటానికి, బాంబులు కురిపించటానికి ఆ దేశం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చితే జరిగేది అదే! ఏదో ఒక నెపంతో, ఆధిపత్య దాహంతో యుద్ధాలు చేయటం తన హక్కుగా భావిస్తూ జననష్టం, వనరుల విధ్వంసం, సౌకర్యాల విచ్ఛిన్నం... అనేవి తనకు సంబంధం లేనట్లుగా వ్యవహరించటం అమెరికాకు కొత్త కాదు. వియత్నాం, అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌ల్లో ఒకనాడు జరిగింది అదే! ఇప్పుడు ఇరాన్ వంతు వచ్చింది అంతే! మధ్యప్రాచ్యంలో 1979 నుంచీ ఇరాన్ అమెరికాకు కొరుకరాని కొయ్యగానే ఉంది. అప్పటి నుంచి సందర్భం వచ్చినప్పుడల్లా తిరుగుబాట్లను ఉసిగొల్పటానికి చేయాల్సినదంతా చేసింది. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం వచ్చిందంటూ అగ్రరాజ్యం ఇప్పుడు మళ్లీ బహిరంగంగా ప్రకటించటమే గాక అందుకు పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని అక్కడి ఆందోళనకారులకు భరోసానూ ఇచ్చింది. ఇజ్రాయెల్‌తో కలిసి బహిరంగంగా, రహస్యంగా పావులన్నీ కదిపినా ఆశించిన ఫలితం కనపడలేదు. ఇరానీయుల అసంతృప్తి, ఆగ్రహం అక్కడి ప్రభుత్వాన్ని కూలదోసే స్థాయిలో సంఘటితం కాలేదు. అందుకే అణురాగంలో మాటలు తీవ్రమయ్యాయి. తమతో, తమకు నచ్చిన రీతిలో అణు ఒప్పందం చేసుకోకపోతే విధ్వంసం తప్పదనే హెచ్చరికలు ముమ్మరమయ్యాయి. అసలు ఎలాంటి ఒప్పందం కావాలో, దాంట్లో ఏం ఉండాలో ఇంతవరకూ అమెరికా స్పష్టం చేయలేదు. గతంలో చేసుకున్న ఒప్పందంలో లోపాలేమిటో నిర్దిష్టంగా చెప్పనూలేదు. అమెరికాతో సహా చైనా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలకు ఆమోదయోగ్యమైన 2015 నాటి ఒప్పందం పనికి రాదంటూ దాన్నుంచి ఏకపక్షంగా వైదొలగుతూ ఆదేశాలు జారీచేసిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు కొత్తదానికి ఇరాన్ ముందుకు రావటం లేదంటూ సైనిక దాడికి సర్వసన్నాహాలు చేస్తున్నారు. 2003లో ఇరాక్‌పై దాడి చేసినట్టే ఇప్పుడు ఇరాన్‌పైనా చేస్తే ఫలితాలు ఇంకా దారుణంగా ఉండే అవకాశమే ఎక్కువ. ఒకవేళ సైన్యాన్ని ఇరాన్‌లోకి ప్రత్యక్షంగా నడిపించకుండా అక్కడి మతనాయకత్వాన్ని హతమార్చితే అది ఎటు దారి తీస్తుందో ఊహించలేం. షియా ముస్లింల ప్రతిస్పందన ఎట్లా ఉంటుందో, అది ఏ మలుపులు తిరుగుతుందో కచ్చితంగా ఇప్పుడే చెప్పనూలేం. ఇరాక్‌లో సున్నీలు అధిక సంఖ్యాకులు కారు. కానీ దశాబ్దాలు అధికారంలో వాళ్లే ఉన్నారు. అమెరికా దాడితో ప్రభుత్వ, సైనిక పదవులను కోల్పోయిన సున్నీలను మతప్రాతిపదికమీద సంఘటితం చేసి ఇస్లామిక్ స్టేట్ పేరుతో కొనసాగిన ప్రతిఘటన ఎన్నో జీవితాలను బలితీసుకుంది. ఒకవేళ ఇరాన్‌లో అలాంటి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా షియాలనే అందులో కూర్చోపెట్టాలి. ఇరాక్‌లోలాగా అధికార పీఠాలపైకి సున్నీల స్థానంలో షియాలు వచ్చినట్లు ఇరాన్‌లో మరోవర్గం వచ్చే అవకాశం లేదు. ఇక ఇరాన్‌లో అత్యున్నత పదవిలో ఉన్న అలీ ఖమేనేయిని భౌతికంగా లేకుండా చేయటానికి అమెరికా చేసే ఏ ప్రయత్నమైనా మతపరమైన అజెండాతో హింసాత్మక ప్రతిఘటనకు దారితీసే అవకాశం ఉంది. అది ఇరాన్‌కే పరిమితం కాదు. షియాలు గణనీయసంఖ్యలో ఉన్న అన్ని ప్రాంతాలకూ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇరాక్‌లోనూ, అజర్‌బైజాన్‌లోనూ అలజడులు చెలరేగుతాయి. భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లో కూడా షియాలు గణనీయసంఖ్యలోనే ఉన్నారు. ఇతర దేశాలను కూడా కలుపుకొంటే షియాలు 20 నుంచి 25 కోట్ల వరకూ ఉంటారు. బలమైన షియా ఆధిక్య దేశంగా ఇరాన్‌కు ఎప్పటి నుంచో గుర్తింపు ఉంది. అందుకే ఇరాన్‌లో ఏం జరిగినా దాని ప్రభావం షియా ప్రజలందరిపైనా ప్రగాఢంగానే ఉండొచ్చు. అగ్రరాజ్యం చేసే యుద్ధానికి కనీసంగానైనా ఏదో ఒక సమర్థనను తయారు చేసుకోవటం గతంలో ఎంతో కొంత ఉండేది. బిన్‌లాడెన్‌కు ఆశ్రయం ఇచ్చారని అఫ్ఘానిస్థాన్‌పై యుద్ధం మొదలుపెట్టింది. భారీ జనవిధ్వంసక ఆయుధాలను కలిగి ఉన్నదంటూ ఇరాక్‌పై సేనలను నడిపించారు. ట్రంప్ వచ్చిన తర్వాత సైనిక యుద్ధాలకూ, వాణిజ్య యుద్ధాలకూ ఎటువంటి సమర్థనల అవసరం ఉండటం లేదు. 2015 నాటి అణు ఒప్పందానికి (జాయింట్ కాంప్రిహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్) అంగీకరించి దానిలోని షరతులను కచ్చితంగా అమలుచేస్తామని ఇరాన్ హామీ ఇచ్చింది. హామీని ఉల్లంఘిస్తే చర్యలు ఎంత కఠినంగా ఉంటాయో ఇరాన్‌కూ తెలుసు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని అయిదు దేశాలతో పాటు జర్మనీ కూడా ఒప్పందంలో భాగస్వామిగా ఉంది. 'అణ్వాయుధాలను తయారు చేయటానికి, సంపాదించటానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రయత్నించబోనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది' అన్న హామీ ఒప్పందం మొదటి పేరాలోనే స్పష్టంగా ఉంది. 15 ఏళ్ల కాలంలో యురేనియం నిల్వలను 98 శాతం తగ్గించాలని కూడా ఒప్పందంలో విపులంగా పేర్కొన్నారు. అందులో భాగంగా కొన్ని నిల్వలను ఇరాన్ రష్యాకు తరలించింది. యురేనియం శుద్ధి స్థాయిని 3.67శాతానికి అంగీకరించింది. వైద్య అవసరాలకు ఉపయోగించటానికి కూడా ఈ శాతానికి కొంత మించే యురేనియాన్ని శుద్ధి చేయాలి. యురేనియం శుద్ధి సామర్థ్యాన్ని ఈ స్థాయికి తగ్గించుకున్నాక మళ్లీ మనసు మార్చుకుని అణ్వస్త్రాలు తయారుచేసే మేరకు దాన్ని తీసుకెళ్లాలంటే ఎక్కువ సమయమే పడుతుంది. ఆ లోగానే వ్యవహారాలను పసిగట్టి ఇరాన్‌ను దారిలోకి తీసుకువచ్చే సామర్థ్యం అగ్రరాజ్యాలకు ఉందని కూడా అప్పట్లో భావించారు.

# బాపూజీ నగర్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేయించిన గంకల కవిత అప్పారావు యాదవ్




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 48వ వార్డులో నూతన అభివృద్ధి పనులతో వార్డులో అభివృద్ధి కళ సంతరించు కుంది. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవితా అప్పారావు యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం నాడు వార్డులో గల బాపూజీ నగర్‌లో ఉదయం నుంచి సాయం త్రం వరకు అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాపూజీ నగర్‌లో నిర్మాణం జరుగుతున్న మెయిన్ రోడ్డు పనులను నేరుగా పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా, వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం బాపూజీ నగర్‌లో నిర్మాణం చేపడుతున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. కాంక్రీట్ దశలో ఉన్న ఫంక్షన్ హాల్ పనులను వేగవంతం చేయాలని, మినీ ఫంక్షన్ హాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇందులో భాగంగా మినీ ఫంక్షన్ హాల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ అడ్డంకిగా ఉందని తెలుసుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాన్స్ఫార్మర్‌ను, విద్యుత్ స్తంభాలను తొలగించి వేరే చోటికి మార్చి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా పనులను కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ నూతన అభివృద్ధి పనులతో వార్డులో అభివృద్ధి కళ సంతరించుకుందని, మెయిన్ రోడ్డు మరమ్మతులకు గురైందని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదు మేరకు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. బాపూజీ నగర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులతో పర్యటన చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగిందని, బాపూజీ నగర్‌లో మినీ ఫంక్షన్ హాల్ లేకపోవడంతో ప్రజలు శుభకార్యాలకు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌లో శుభకార్యాలు చేసుకోవడం ఇబ్బందిగా మారిందని వచ్చిన ఫిర్యాదు మేరకు మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ నిర్మాణం పూర్తి అయితే పేద ప్రజల ఇంట్లో శుభకార్యాలు ఈ మినీ ఫంక్షన్ హాల్‌లో చేసుకోవచ్చన్నారు. మినీ ఫంక్షన్ హాల్ వద్ద ట్రాన్స్ఫార్మర్ అడ్డంకిగా ఉందని తెలుసుకొని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి ట్రాన్స్ఫార్మర్‌ను వేరే చోటికి మార్చి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించడం జరుగుతుందని వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల పేర్కొన్నారు. బాపూజీ నగర్ సమస్యలపై పర్యటించి, జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి అభివృద్ధి పనులు చేపడుతున్న గంకల కవితా అప్పారావు యాదవ్‌కు బాపూజీ నగర్ ప్రజల అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఆంధ్రప్రభ ఎండి గౌతమ్ పుట్టినరోజు వేడుకలు

## - కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రభ గ్రూప్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) ముత్తా గౌతమ్ పుట్టినరోజు వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రభ జాతీయ దినపత్రిక విశాఖ యూనిట్ కార్యాలయంలో నిర్వహిం చిన ఈ వేడుకల్లో ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, బ్యూరోచీఫ్ గంట్ల శ్రీనుబాబు కేక్ కట్ చేసి అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ రాజధాని ఢిల్లీ, మెట్రోపాలిటిన్ నగరాల్లో ఆంధ్రప్రభ నిరంతరం పాఠకుల మదిలో చెరగని ముద్ర వేసిందన్నారు. 1938లో ఆవిర్భవించిన ఆంధ్రప్రభ స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా కీలక పాత్ర పోషించిందన్నారు. అటువంటి తెలుగు జాతీయ దినపత్రిక సంస్థ ఛైర్మన్ ముత్తా గోపాలకృష్ణ, ఎండి ముత్తా గౌతమ్‌ల సారధ్యంలో వందేళ్ల పండుగ నిర్వహించుకోనుండడం అభినందనీయమన్నారు. వందేళ్లు పూర్తి చేసుకుంటున్న తెలుగు పత్రికల జాబితాలో ఆంధ్రప్రభ ముందు వరుసలో ఉంటుందన్నారు. సుమారు 4 వేల మంది ఉద్యోగులతో ఆంధ్రప్రభ జాతీయ దినపత్రిక, రెండు స్మార్ట్ ఎడిషన్‌లు, ఐదు యూట్యూబ్ చానల్స్, వెబ్ చానల్‌తో పాటు జాతీయ స్థాయి చానల్‌ను ముత్తా గౌతమ్ పూర్తిస్థాయిలో నిర్వహిస్తూ కోట్లాది మంది పాఠకులకు పత్రిక, ఛానల్ ను మరింత చేరువ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ యూనిట్ సహాయ మేనేజర్ చిరికి దేముడునాయుడు, అకౌంట్స్ ప్రతినిధి ఏ ఉదయ్, స్టాఫ్ రిపోర్టర్ సిద్దార్థ, కృష్ణమూర్తి నాయుడు, సీనియర్ పాత్రికేయులు, డెస్క్ జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, ఇతర పాత్రికేయులు పాల్గొని ముత్తా గౌతమ్ మరింత ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# చెత్త రహిత పాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## - సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి - మన విశాఖను మనమే దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలి - విద్యార్థులు అందరూ గ్రీన్ సోల్జర్స్‌గా తయారు అవ్వాలి - గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** చెత్త రహిత పాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం కోరారు. గురువారం ఉదయం మధురవాడ దగ్గర మిధిలాపురిలోని గ్లోబ్ విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ లలిత అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం నేతృత్వంలో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రలో భాగంగా "చెత్త రహిత పరిపాలన" (జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మన విశాఖ నగరంలో ఎక్కడా చెత్త పారవేయరాదని, జివిఎంసి వాహనాలకు చెత్త ఇవ్వాలని కోరారు. మన విశాఖను మనమే దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని వివరించారు. ఏ జీవి అంతరించినా మాన వాళి మనుగడే ప్రమాదంలో పడుతుంది అన్నారు. విద్యార్థులు అందరూ పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత కోసం గ్రీన్ సోల్జర్స్‌గా తయారు అవ్వాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థులు, మహిళలు, నగరవాసులు అందరూ చెత్త రహిత నగరంగా విశాఖ మహానగరాన్ని తీర్చిదిద్దడానికి కృషి చేయాలని కోరారు. మన అందమైన నగరాన్ని ఒక సుందరమైన వనంగా తీర్చిదిద్దాలని కోరారు. వంటింటి వ్యర్థాలతో ఎరువు తయారు చేసి ఎవరి ఇంటి వద్ద వారె కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు పండించడం అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లలిత, గ్రీన్ వాలంటీర్ ఐ.కృష్ణ కుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఆదూరుపల్లిలో వాహనాల తనిఖీలు

## - హెల్మెట్ తప్పనిసరి : ఎస్సై తిరుమలరావు



**చేజర్ల, (రాజధాని వార్తలు):** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో గురువారం చేజర్ల ఎస్సై తిరుమలరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ బుక్, ఇన్సూరెన్స్ పత్రాలు పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు చలానాలు విధించి హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. వాహనదారులు భద్రతా నియమాలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు




**కావలి, (రాజధాని వార్తలు):** గురువారం ప్రారంభమైన బిలకూట క్షేత్రంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. దేవస్థా నం ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారి గిరి ప్రదక్షిణ వేలాది మంది భక్తుల సందోహంతో ఘనంగా ప్రారం భమైంది. స్వామివారి వేషధారణలో కోలాటాలు, మహిళల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉత్సవాల సందర్భంగా క్షేత్రం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. క్షేత్రానికి వచ్చిన భక్తులు అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. గతంలో స్వామివారి కల్యాణోత్సవం కొంతమందికే పరిమితమై ఉండేదని, ఇప్పుడు వేలాది మంది భక్తులకు స్వామివారి కల్యాణాన్ని తిలకించే అవకాశం కలిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమాలు విజయవంతంగా సాగేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# జీవన నైపుణ్యాలపై బాలలకు అవగాహన సదస్సు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని పాపనపల్లి గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ మాడ్యూల్స్ జీవన నైపుణ్యాలపై బాలలకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ బాల్య దశలోనే జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, స్వీయ గుర్తింపు, సమూహ గుర్తింపు, విభిన్న రకాల ఆలోచనలలోని తేడాలు, ఇతరుల కంటే భిన్నంగా ఆలోచించడం, కాలానుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, జీవితంలో ఎదురయ్యే బాల్య దశ నుండి ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఇతరుల కంటే భిన్నంగా అభివృద్ధి సాధించాలని బాలలకు సంబోధించారు. స్వీయ గుర్తింపులో వ్యక్తుల వయస్సు, లింగం, విద్యా సామ ర్థ్యం, వైకల్యం, ప్రతిభ పిల్లల అభివృద్ధి వివిధ దశల్లో జరుగుతుందని, వారి పరిసరాల ప్రభావంతో పిల్లలకు స్వతంత్రంగా తమ పనులను పూర్తి చేసే అవకాశం కల్పించాలని, అప్పుడు తమదైన శైలిలో భిన్నంగా ఆలోచించి అసాధారణంగా తమ శక్తి సామర్థ్యాలు వివిధ రంగాల్లో ప్రదర్శిస్తారని తెలిపారు. రేణిగుంట, పాపా నాయుడుపేట, ఏర్పేడు మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో శ్రీకాళహస్తి మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఏర్పేడు మండల కన్వీనర్ శిరీష, రేణిగుంట మండల కన్వీనర్ జయలక్ష్మి, ప్రగతి సిబ్బంది రామచంద్ర, మురగయ్య, వెంకటేశు, సురేషు, సుభాష్ చంద్రబోస్, విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు.

# పిక్‌టాక్ : ఇంత ఎలా సాధ్యం మందాకిని



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా గురించి ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాజాగా మరోసారి ఈమె గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇంతకు ముందు హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ, సిరీస్‌ల్లో నటించిన ప్రియాంక చోప్రా ఇటీవల బాలీవుడ్ సినిమాలకు ఓకే చెప్పింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఇండియాలో ప్రియాంక చోప్రా ఎక్కువగా కనిపిస్తుంది అంటూ ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఒక ఈవెంట్‌లో పాల్గొంది. ఆ సమయంలో ధరించిన ఔట్ ఫిట్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ప్రియాంక చోప్రా అందం గురించి ఎప్పటికప్పుడు మాట్లాడుకోవడం చాలా కామన్ విషయం, అయితే ఈసారి అంతకుమించి అన్నట్లుగా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తమిళన్ అనే తమిళ సినిమాతో 2002లో ఇండస్ట్రీకి పరిచయం అయిన ప్రియాంక చోప్రా చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. అక్కడ భారీ విజయాలను దక్కించుకోవడంతో టాప్ స్టార్ హీరోయిన్‌గా మారింది. 2003లో వచ్చిన హిందీ మూవీ ది హీరో : లవ్ స్టోరీ ఆఫ్ ఎస్పైతో ప్రియాంక చోప్రా బాలీవుడ్ వారికి దగ్గర అయింది. ఆ సినిమాలో ప్రియాంక చోప్రా నటన సైతం ఆకట్టుకుంది. 2008లో ప్రియాంక చోప్రా చేసిన ఫ్యాషన్ మూవీ పాత్రకు గాను ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను సొంతం చేసుకుంది. అక్కడ నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా సుదీర్ఘ కాలం పాటు బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా, అత్యధిక పారితోషికం దక్కించుకున్న హీరోయిన్‌గా నిలిచింది. అక్కడ నుంచి హాలీవుడ్ కూడా వెళ్లడంతో అక్కడ ఈమెకు మంచి పేరు, మంచి పారితోషికం దక్కిన విషయం తెల్సిందే. హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన పీసీ హాలీవుడ్‌లో ఈ అమ్మడి క్రేజ్‌కి, వరుస ఆఫర్లు దక్కడానికి కారణం ఈమె అందం అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. వికీపీడియా అనుసారం ప్రియాంక చోప్రా వయసు 43 ఏళ్లు. సాధారణంగా హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన వెంటనే కనిపించకుండా పోతారు. కానీ ప్రియాంక చోప్రా మాత్రం ఇంకా ఒక వెలుగు వెలుగుతూనే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ చాలా మంది ఇప్పటికే ఆంటీగా, అమ్మగా సినిమాలు చేస్తున్నారు. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా ఇంత అందం ఎలా అంటూ చాలా మంది ఈమెను ప్రశ్నిస్తూ ఉంటారు. ఈ స్థాయి అందం ఎలా సాధ్యం అంటూ అభిమానులతో పాటు అంతా కూడా తెగ కామెంట్ చేస్తూ తాజాగా ఆమె పాల్గొన్న కార్యక్రమానికి చెందిన ఈ ఫోటోలను పోస్ట్ చేస్తున్నారు. ఈ ఫోటోల్లో ఆమెను చూస్తే కచ్చితంగా 30+ వయసు అనుకునే వారు ఎక్కువ మంది ఉంటారు. ఇక వారణాసి సినిమా విషయానికి వస్తే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా ను మందాకిని పాత్రలో రాజమౌళి చూపించబోతున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా ఇప్పటి వరకు చాలా విభిన్నమైన పాత్రలు చేసింది. కానీ ఈ పాత్ర అంతకు మించి అన్నట్లుగా ఉండబోతుంది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ఈ మధ్య కాలంలో ప్రియాంక చోప్రా యొక్క మందాకిని లుక్ ను రివీల్ చేయడం జరిగింది. రాజమౌళి హీరోయిన్స్‌ను ఎంత అందంగా చూపిస్తాడో తెలిసిందే. అందుకే ప్రియాంక చోప్రాను ఈ సినిమాలో ఆహా అన్నట్లుగా చూపించడం ఖాయం అనిపిస్తోంది. మహేష్ బాబుకు ఈమె సరి జోడి అనిపించే విధంగా మందాకిని పాత్ర, లుక్ ఉండాలని అంతా కోరుకుంటున్నారు. నటనలో సుదీర్ఘమైన అనుభం ఉన్న ప్రియాంక చోప్రా నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ అవుతుంది అనేది కొందరి మాట. వచ్చే ఏడాది రాబోతున్న వారణాసితో ప్రియాంక చోప్రా క్రేజ్ మరింత పెరుగుతుందా అనేది చూడాలి.

# అందాల ప్రమాణాలకు చెక్.. కాన్ఫిడెన్స్‌తో ట్రెండ్ సెట్ చేస్తున్న మృణాల్



హీరోయిన్లపై సైజ్ జీరో ముద్ర వేయాలనే ఒత్తిడి సినీ ఇండస్ట్రీలో కొత్తదేమీ కాదు. కానీ ఆ ట్రెండ్‌కు భిన్నంగా తన స్వరాన్ని వినిపిస్తున్నారు మృణాల్ ఠాకూర్. తనకు ఆరోగ్యం ముఖ్యమని, అవాస్తవమైన అందాల ప్రమాణాలను మ్యాచ్ చేయడం తనకు ముఖ్యం కాదని ఆమె స్పష్టంగా చెప్పడం, కేవలం వ్యక్తిగత అభిప్రాయంగా మాత్రమే కాకుండా బాడీ పాజిటివిటీపై ఒక స్ట్రాంగ్ స్టేట్‌మెంట్‌గా మారింది. యధాతథంగా స్వీకరించారు తెలుగు ఆడియన్స్ తన గ్లామర్ ను, స్క్రీన్ ప్రెజెన్స్‌ను యధాతథంగా స్వీకరించారని ఆమె చెప్పడం చూస్తుంటే బాలీవుడ్‌లో మృణాల్ తన బరువు విషయంలో ప్రశ్నలు ఎదుర్కొన్నారేమో అనిపిస్తోంది. బాలీవుడ్‌లో హీరోయిన్లకు సన్నగా, ఒక నిర్దిష్ట శరీరాకృతితో కనిపించాలనే అంచనాలు ఎక్కువగా ఉంటాయనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మృణాల్ చేసిన వ్యాఖ్యలు రెండు ఇండస్ట్రీల మధ్య ఉన్న మైండ్‌సెట్ తేడాను చాలా స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇది కేవలం ప్రాంతీయ పోలిక మాత్రమే కాదు, మహిళలపై ఉండే అందాల ప్రమాణాలపై పెద్ద చర్చకు దారి తీసే అంశం. ఫిట్‌గా ఉండటమంటే కచ్చితంగా సన్నగా ఉండటం కాదని మృణాల్ చెప్తున్న విషయం, యువతకు ఆరోగ్యకరమైన దృక్పథాన్ని అందిస్తుంది.

శరీరాన్ని మార్చుకోవడం కంటే, దాన్ని అంగీకరించి సంరక్షించుకోవడం ముఖ్యమనే భావన ఆమె మాటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. సోషల్ మీడియా కాలంలో బాడీ షేమింగ్ కామెంట్లు సాధారణమైపోయిన నేపథ్యంలో, ఒక ప్రముఖ నటి ఇలాంటి స్పష్టమైన స్టాండ్ తీసుకోవడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. రీసెంట్‌గా రిలీజైన డెకాయిట్ సినిమాలోని సాంగ్‌లో కూడా మృణాల్ లుక్‌కు విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. అడివి శేష్‌తో కలిసి ఆమె కనిపించిన ఆ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అభిమానులు ఆమె అందాన్ని, సహజమైన ఆకర్షణను, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. నేచురల్ బ్యూటీ, ఎఫర్ట్‌లెస్ చార్మ్, రియల్ గ్లామర్ లాంటి పదాలతో ఫ్యాన్స్ ఆమెను పొగిడేస్తున్నారు. ఇది ప్రేక్షకుల అభిరుచుల్లో కూడా మార్పు వస్తోందనే సంకేతంగా చూడొచ్చు. కాగా మృణాల్ తన శరీరాన్ని తాను అంగీకరించిన తర్వాత మరింత కాన్ఫిడెంట్‌గా మారానని చెప్పారు. కెరీర్ ప్రారంభ దశలో ఉన్న అనుమానాలు, బాహ్య విమర్శలు ఇప్పుడు తనను ప్రభావితం చేయవని ఆమె చెప్తున్నారు. ఈ మార్పు ఆమె వ్యక్తిగత ఎదుగుదలకు కూడా నిదర్శనం. నటిగా మాత్రమే కాకుండా, ఒక మహిళగా తన నిర్ణయాలను గౌరవించడాన్ని నేర్చుకున్నానని ఆమె చెప్తున్న మాటలు ఇన్‌స్పైరింగ్‌గా ఉన్నాయి. మృణాల్ తీసుకున్న ఈ స్పష్టమైన వైఖరి, ఇతర నటీమణులకు కూడా ధైర్యం ఇచ్చేలా ఉంది. మొత్తానికి, ఇది ఒక హీరోయిన్ లుక్ గురించి వచ్చిన ప్రశంసల కథ మాత్రమే కాదు. ఇది బాడీ పాజిటివిటీ, ఇండస్ట్రీ మైండ్‌సెట్ మార్పు, ఫ్యాన్ సపోర్ట్, మరియు ముఖ్యంగా ఒక మహిళ తనను తాను అంగీకరించుకున్న ఆత్మవిశ్వాస ప్రయాణం గురించి చెప్పే కథ అని చెప్పొచ్చు.

# వెంకీ మామతో నాగార్జున, బాలయ్య కాంబో ఎప్పటికి?






తెలుగు సినిమా ఇండస్ట్రీలో అగ్ర హీరోల మల్టీస్టారర్లంటే అభిమానులకు ఎప్పుడూ పండగే. ఇండస్ట్రీ టాప్ హీరోలను కలిపి సినిమాలు తీయడంలో దర్శకుడు అనీల్ రావిపూడి ముందు వరుసలో ఉన్నారు. వెంకటేష్- వరుణ్ తేజ్, వెంకటేష్- చిరంజీవి కాంబినేషన్లను బ్లాక్ బస్టర్లుగా మలిచారు. ఇప్పుడు వెంకటేష్- కళ్యాణ్ రామ్‌లతో 2027 సంక్రాంతికి ట్రీట్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. అయితే వెంకటేష్- బాలకృష్ణ, వెంకటేష్- నాగార్జునలతోను అపజయమెరుగని రావిపూడి సినిమాలు ప్లాన్ చేస్తున్నారా? అంటే అందుకు ఆస్కారం లేకపోలేదనేది ఒక విశ్లేషణ. ఈ ఇద్దరు అగ్ర హీరోలతో మల్టీస్టారర్‌కి ఆస్కారం లేకపలేదు. ఏదైనా మల్టీస్టారర్‌లో నేరుగా కలిసి నటించలేదు. అయితే వీరిద్దరూ కొన్ని సినిమా వేడుకల్లో, స్టేజ్ షోలలో, ప్రైవేట్ ఈవెంట్లలో చాలా సరదాగా కనిపిస్తుంటారు. బాలయ్య హోస్ట్ చేసిన 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె' టాక్ షోకి వెంకటేష్ అతిథిగా వచ్చినప్పుడు వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం చూసి ఫ్యాన్స్ మురిసిపోయారు. భవిష్యత్తులో వీరిద్దరినీ ఒకే ఫ్రేమ్‌లో చూడాలని కోట్లాది మంది అభిమానులు ఎదురు చూస్తున్నారు. వెంకటేష్ - నాగార్జున మధ్య బావా-బామ్మర్ది రిలేషన్ గురించి తెలిసిందే. వీరిద్దరూ కలిసి నటించిన సినిమాలు ఉన్నాయి. రావుగారింట్లో రౌడీ (1990) సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు ప్రధాన పాత్ర పోషించగా, నాగార్జున ఒక ప్రత్యేక పాత్రలో కనిపించారు. వెంకటేష్ కూడా ఒక చిన్న అతిథి పాత్రలో మెరిశారు. ఊపిరి (2016) చిత్రంలో నాగార్జున ప్రధాన పాత్రలో నటించగా, వెంకటేష్ ఒక సరదా అతిథి పాత్రలో కనిపించారు. కీలక సన్నివేశాల్లో వీరిద్దరూ స్క్రీన్ షేర్ చేసుకోవడం ఫ్యాన్స్‌కు ఐ ఫీస్ట్‌లా అనిపించింది. 2014లో వచ్చిన మనం అక్కినేని కుటుంబం అంతా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో కూడా వెంకటేష్ ఒక చిన్న పాత్రలో కనిపించి సర్‌ప్రైజ్ చేశారు. ఈ కాంబినేషన్లు వర్కవుట్ చేయడానికి అనీల్ రావిపూడి ప్రయత్నించే అవకాశం లేకపోలేదు. ఇద్దరు పెద్ద హీరోలను హ్యాండిల్ చేయడం అతడికి వెన్నతో పెట్టిన విద్య. ఎఫ్2, ఎఫ్3 (వెంకీ - వరుణ్ తేజ్), ఎంఎస్‌జి (చిరంజీవి - వెంకటేష్), తదుపరి వెంకీ - కల్యాణ్ రామ్ కాంబినేషన్ సినిమాలే దీనికి నిదర్శనం. వెంకీ- ఎన్బీకే, వెంకీ-నాగ్‌ల కోసం మంచి స్క్రిప్టుల్ని వండాల్సి ఉంటుంది. వెంకటేష్ - నాగార్జున ఇద్దరికీ అద్భుతమైన కామెడీ టైమింగ్ ఉంది. అనిల్ రావిపూడి మార్క్ హ్యూమర్‌తో వీరిద్దరినీ కలిపి ఒక పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ లేదా యాక్షన్ కామెడీ ప్లాన్ చేస్తే అది రికార్డులు తిరగరాయడం ఖాయం.

# చిరు- పవన్.. ఓటిటి మార్కెట్‌లో టాప్ ఎవరు?



చిరంజీవి, పవన్ కళ్యాణ్.. వీరిలో ఒకరు దశాబ్దాలుగా బాక్సాఫీస్ ను శాసిస్తున్న మెగాస్టార్ అయితే.. మరొకరు తన స్పెషల్ స్టైల్‌తో యూత్ హృదయాలను గెలుచుకున్న పవర్ స్టార్. థియేటర్ల వద్ద ఇద్దరికీ సమానంగా క్రేజ్ ఉన్నప్పటికీ, ఓటీటీ మార్కెట్ విషయంలో మాత్రం ఇంట్రెస్టింగ్ డిఫరెన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విషయంపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. నిజానికి చిరంజీవి సినిమాలు విడుదలైతే కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు క్యూలు కడతారు. ఆయన నటించిన చిత్రాలు వరుసగా భారీ వసూళ్లు సాధిస్తూ రూ.300 కోట్ల క్లబ్‌లోకి చేరిన అనేక సందర్భాలు ఉన్నాయి. దీంతో ఆయన సినిమాలకు ఓటీటీ హక్కులు కూడా భారీగా అమ్ముడవుతాయని అంతా భావిస్తారు. కానీ పరిస్థితి మాత్రం వేరుగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే చిరంజీవి చిత్రాల డిజిటల్ హక్కులు సాధారణంగా రూ.40- 50 కోట్ల మధ్య ఫైనల్ అవుతున్నాయని సమాచారం. బాక్సాఫీస్ రేంజ్ తీసుకుంటే ఇది కొంత షాకింగ్ గానే అనిపిస్తుంది. అదే సమయంలో పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే మాత్రం లెక్కలు వేరుగా కనిపిస్తున్నాయి.

ఆయన సినిమాలకు విడుదలకు ముందే ఓటీటీ సంస్థలు భారీగా పోటీ పడుతున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ పవన్ సినిమాలపై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపుతోంది. ప్రస్తుతం ఆయన నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రానికి దాదాపు రూ.80 కోట్లకు పైగా చెల్లించి డిజిటల్ హక్కులు దక్కించుకున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. ఆ రేంజ్ డీల్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దీనికి ప్రధాన కారణం పవన్ కళ్యాణ్‌కు ఉన్న డైహార్డ్ ఫ్యాన్ బేస్ అని వినికిడి. ఎందుకంటే ఆయన సినిమాలు థియేటర్లలోనే కాదు, ఓటీటీలో కూడా రిపీట్ వ్యూయింగ్ సాధిస్తాయి. యూత్, ఓవర్సీస్ ఆడియన్స్, సోషల్ మీడియా ట్రెండ్.. అన్నీ కలిసి ఆయన సినిమాలకు డిజిటల్ ప్లాట్ ఫామ్‌లలో భారీ వ్యూయర్ షిప్ తీసుకువస్తున్నాయి. ఇటీవల డిజిటల్ రిలీజ్ అయిన ఓజీ మూవీ మంచి స్పందన అందుకోవడం కూడా దీనికి పర్ఫెక్ట్ ఎగ్జాంపుల్ అని చెప్పాలి. అలా ఓటీటీలో పవన్ సినిమా అంటే స్పెషల్ ఎంగేజ్మెంట్ ఉంటుందని ప్లాట్ ఫామ్స్ గుర్తించాయి.

అందుకే ముందుగానే పెద్ద మొత్తాలు చెల్లించి హక్కులు సొంతం చేసుకుంటున్నాయి. ఇక మరో ప్రముఖ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా స్టార్ హీరోల చిత్రాల కోసం పోటీ పడుతున్నప్పటికీ, పవన్ సినిమాల విషయంలో నెట్ ఫ్లిక్స్ టాప్‌లో ఉంది. ఏదేమైనా చిరంజీవి, పవన్ ఇద్దరికీ ఆడియన్స్‌లో ఫుల్ క్రేజ్ ఉన్నా, ఓటీటీ రేసులో మాత్రం పవర్ స్టార్ టాప్‌లో ఉన్నారని చెప్పాలి.

# బాల్య వివాహాలు చేస్తే జైలుకే

## - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్టు సమాచారం తెలిస్తే జరిపించిన తల్లిదండ్రులతో పాటు గ్రామ సర్పంచ్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్య వివాహాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికకు వివాహ వయసు రాకుండా బాల్య వివాహం జరిపిన వారిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అట్రాసిటి కేసులు కూడా నమోదు చేయాలన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడానికి అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసుల సహాయం తీసుకోవాలని పేర్కొన్నారు. మండల స్థాయిలో వాట్సాప్ గ్రూప్‌ని క్రియేట్ చేసి గ్రామాల్లో పని చేస్తున్న సిబ్బందికి, స్థానికంగా జరిగే బాల్య వివాహాలను ఆపాలని, తల్లిదండ్రులపై గ్రామ స్థాయిలోనే కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కలెక్టర్ అన్నారు. ప్రతీ గ్రామంలో ఉండే యువతి, యువకుల పేర్లు, వయసుని సర్వే చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఐసిడిఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్టు ఎవరికైనా తెలిస్తే 1098 (చైల్డ్ హెల్ప్ లైన్) లేదా 181 (మహిళా హెల్ప్ లైన్)కు సమాచారం అందించాలన్నారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, బాల్య వివాహం చేస్తే పిల్లల భవిషత్తులో పడే కష్టాలను వారికి అర్థమయ్యేలా వీడియో రూపంలో చూపించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తే చాలా మందికి దీనిపై అవగాహన కలుగుతుందని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.మనీషా రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి డా.టి.కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన: డిఎంహెచ్ఓ డా.భాస్కరరావు





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** మారుతున్న వాతావరణ పరిస్థితులకనుగుణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. వాతావరణ మార్పులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎన్జీఓ హోంలో నిర్వహించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా తగు జాగ్రత్తలు పాటించాలని, లేకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. వేసవి కాలం ప్రారంభం కానున్న నేపధ్యంలో వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, వేడి సంబంధిత వ్యాధులకు గురికాకుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీహైడ్రేషన్ చెందకుండా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలి, ప్రయాణాల్లో వెంట నీటిని తీసుకెళ్లాలి, ఓఆర్ఎస్, నిమ్మరసం, మజ్జిగ, మొదలగు ఇంట్లో తయారు చేసిన పానీయాలు సిద్ధం చేసుకోవాలని, శాఖాహారం, నీటి పరిమాణం కలిగి ఉండే పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. సూర్యరశ్మికి నేరుగా బహిర్గతం కాకుండా గొడుగు, టోపీ, టవల్ లేదా ఇతర సంప్రదాయ తలపాగాను ఉపయోగించాలన్నారు. వాతావరణ శాఖ సూచనలు తెలుసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, పలు శాఖల సమన్వయంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. శిక్షణ పొందిన ప్రథమ చికిత్స సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్, సెలైన్ బాటిల్స్ లభ్యతపై ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా.వై.విజయ్ మోహన్, ఎన్.సి.డి పిఓ డా టి. జగన్ మోహనరావు, డిపిఓ లీలారాణి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న సిరమ్మ

## - వైభవంగా ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు







**నెల్లిమర్ల, (రాజధాని వార్తలు):** నెల్లిమర్ల నియోజకవర్గం, రామతీర్థం పంచాయతీ పరిధిలోని దేముని నెలివాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి 11వ వార్షికోత్సవ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరమ్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు లెంక రామ సత్యనారాయణ, గమిడి కోటేశ్వరరావుగార్ల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆమెకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన చండీ హోమంలో పాల్గొని లోకకల్యాణార్థం ఆహుతులు అర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఆమెకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం భారీగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిరమ్మ పాల్గొని భక్తులకు ప్రసాదం వితరణ గావించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, 'చిన్న శ్రీను సోల్జర్స్' ఉపాధ్యక్షులు తోట వాసు, సంస్థ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు జిల్లాలో 6 కేంద్రాలు: జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** మే 3న నిర్వహించే నీట్ పరీక్షకు జిల్లాలో 6 కేంద్రాలను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్, అయ్యప్పనగర్‌లో గలా ఏ.పి.మోడల్ స్కూల్, జె.ఎన్.టి.యూ బ్లాక్ 1, 2 ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గురువారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ న్యూఢిల్లీ వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, పరీక్ష నిర్వహణకు చేసిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 6 కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ఈ కేంద్రాల్లో 1800 వరకు పరీక్ష రాసే సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీపురుపల్లి నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు నీట్ సిటీ కో ఆర్డినేటర్ దిలీప్ మోడీ, పరీక్షల సూపరింటెండెంట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

## - 28న రావివలసలో కార్యక్రమం - అదేరోజు ప్రధాన మంత్రి చేతుల మీదుగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ పంపిణీకి వర్చువల్‌గా పాల్గొననున్న ముఖ్యమంత్రి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం/చీపురుపల్లి, (రాజధాని వార్తలు):** చీపురుపల్లి మండలం రావివలస గ్రామంలో ఈ నెల 28న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి గురు వారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్‌తో కలిసి కార్యక్రమ స్థల ఏర్పాట్లు, భద్రత, వేదిక నిర్వహణ, ప్రజలకు సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు. అదేవిధంగా, లబ్దిదారుతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్, క్యాడర్ మీటింగ్, సిహెచ్సిలో ఏర్పాటు చేయనున్న హెచ్‌పివి వాక్సిన్ వేదిక, హెలిపాడ్, తదితర అంశాలు క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్‌లు అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్, రవాణా నియంత్రణ, వైద్య సదుపాయాలు, తాగునీరు, శానిటేషన్ వంటి ఏర్పాట్లు సమర్థంగా చేయాలని సూచించారు. అదేవిధంగా అదే రోజు 14-15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ (కొన్ని క్యాన్సర్ల నివారణకు) పంపిణీ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి చీపురుపల్లి నుంచి వర్చువల్ కాన్ఫరెన్స్ (వీసీ) ద్వారా పాల్గొననున్నారని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక, వైద్య, లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రెండు కీలక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు కళా వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా గురువారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ఒకరికి జైలు, జరిమానా

## - మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు, రెండు లక్షల 40 వేల రూపాయల జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ గురువారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. గజపతి నగరానికి చెందిన కొల్లా కనక వెంకట సత్యనారాయణ అదే గ్రామానికి చెందిన పూసర్ల రామలింగేశ్వరరావుకు 2022 సంవత్సరంలో 2 లక్షల 40 వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు, ఇందుకు బదులుగా రామలింగేశ్వర రావు 2,40,000 మొత్తానికి సత్యనారాయణకు చెక్కు అందజేయగా ఈ చెక్కు బౌన్స్ అయ్యింది. అనేక వాయిదాల తర్వాత గురువారం మెజిస్ట్రేట్ ఈ తీర్పు చెప్పారు.

# శిశు మందిర్ విద్యార్థులకు బిజేపి నేత వెంకట సుబ్బారావు పిల్లన గ్రోవుల పంపిణీ










**నెల్లూర, (రాజధాని వార్తలు):** అంతరించి పోతున్న కళలకు జీవం పోస్తూ, ఆ కళల ద్వారా హిందూ ధర్మాన్ని ప్రజలకు చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్న నెల్లూరు బిజేపి నేత తన్నీరు వెంకట సుబ్బా రావు అభినందనీయులని, ఆయన్ను భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ఖచ్చితంగా గుర్తించి తగిన విధంగా గౌరవి స్తుందని బిజేపి ఆర్ట్ అండ్ కల్చర్ విభాగం తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి రేవతి రామచంద్రరావు అన్నారు. గురువారం ఆమె నెల్లూరుకు విచ్చేశారు. నెల్లూరు 10వ డివిజన్ బిజేపి ఇంఛార్జ్ తన్నీరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నవలాకుల గార్డెన్‌లోని సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిశు మందిర్ స్కూల్ కు చేరుకున్న రేవతి రామచంద్రరావుకు బిజేపి మహిళా మోర్చా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్కూల్లో సరస్వతి దేవి ఫోటోకు పూజలు నిర్వహించి స్కూల్లోని 200 మంది విద్యార్థులకు తన స్వంత నిధులతో గుజరాత్ రాష్ట్రం లోని అహ్మదాబాద్ నుండి తీసుకొచ్చిన పిల్లన గ్రోవులను అందజేశారు. ఈ సందర్భంగా తమిళనాడు బిజేపి నాయకురాలు రేవతి రామచంద్రరావు మాట్లాడుతూ ప్రాచీన కళలకు జీవం పోసే విధంగా సరస్వతి శిశు మందిర్‌లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పిల్లన గ్రోవి సాధనలో శిక్షణ ఇవ్వడం శుభపరిణామమని, ఇది హిందూ ధార్మిక ప్రచారంలో ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నం చేస్తున్న నెల్లూరు బిజేపి నేత తన్నీరు వెంకట సుబ్బారావుకు తన అభినందనలు అని అన్నారు. అనంతరం తన్నీరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వేణుగానంలో శిక్షణ పొందుతున్న ఈ విద్యార్థులంతా 2027లో ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొని తమ వేణుగానంతో హింధూ ధార్మికాన్ని ప్రచారం చేస్తారన్నారు.

తాను అడగ్గానే 200 మంది విద్యార్థులకు పిల్లన గ్రోవులను తన స్వంత ఖర్చులతో తీసుకొచ్చి పంపిణీ చేసిన రేవతి రామచంద్రరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరణం సుభాషిణి, జిల్లా మహిళా మోర్చా నాయకులు చిలకల ప్రవీణా రెడ్డి, లక్ష్మీ ప్రియ, కారుణ్య లత, బుజ్జమ్మ, స్కూల్ ఛైర్మెన్ రత్నం, ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు పాల్గొన్నారు.

# విపిఆర్ నేత్ర క్యాంప్‌ను సందర్శించిన ఎంపీ విపిఆర్

**- ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి - నేత్ర సేవలపై ఆరా, వసతులను పరిశీలించిన విపిఆర్ - ఇప్పటి వరకు 26 వేల మందికి కంటి పరీక్షలు, 15 వేల మందికి ఉచితంగా అద్దాలు అందజేత - హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణులు - తమ చూపు ఎంతో మెరుగు పడుతోందని ఆనందం**




**నెల్లూర, (రాజధాని వార్తలు):** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని నమ్మి నెల్లూరు జిల్లా ప్రజల కోసం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన విపిఆర్ నేత్ర నిర్విఘ్నంగా కొనసాగుతోంది. గ్రామీణ ప్రజల కంటి చూపును మెరుగు పరుస్తూ.. వెలుగులు నింపుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ నేత్ర సేవలను స్వయంగా పరిశీలించారు.

కొండాపురం మండలం గొట్టిగుండాల గ్రామంలో జరుగుతున్న నేత్ర శిబిరాన్ని ఆకస్మిక పరిశీలన చేసిన ఆయన.. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సందర్శనలో అర్జున్ రెడ్డి, నీలిమ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొనగా విపిఆర్ నేత్ర ప్రాధాన్యతను వారికి విపిఆర్ ఫౌండేషన్ చీఫ్ కోఆర్డినేటర్ శంకర్ తెలియజేశారు. గ్రామస్తులతో ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు కంటి చూపు అనేది చాలా ముఖ్యమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా మీ మీ గ్రామాల్లో విపిఆర్ నేత్ర బస్సు వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకుని తగిన అద్దాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా అర్హులకు అందజేస్తున్న అద్దాలను పరిశీలించారు. విపిఆర్ నేత్ర సిబ్బందికి తగిన సూచనలు చేశారు. గ్రామస్తులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు 26 వేల మందికి కంటి పరీక్షలు చేయగా 15 వేల మందికి అద్దాలు అందించామన్నారు. ఈ సందర్శనలో చేజర్ల భాస్కర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 102 ఏళ్లుగా కస్టమర్లకు కర్నాటక బ్యాంక్ ఉత్తమ సేవలు

**- నెల్లూరు బ్రాంచ్ కార్యక్రమంలో ఎంపీ విపిఆర్ - నాకు ఈ బ్యాంకుతో మంచి అనుబంధం ఉంది - మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్ష**




**నెల్లూర, (రాజధాని వార్తలు):** గత 102 ఏళ్లుగా కర్నాటక బ్యాంక్ లిమిటెడ్ తన కస్టమర్లకు ఉత్తమ సేవలు అందిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి పునరుద్ధరించిన పొగతోటలోని కర్నాటక నెల్లూరు బ్రాంచ్ కార్యక్రమంలో ఆయన గురువారం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సిబ్బందిని, కస్టమర్లను ఉద్దేశించి మాట్లాడారు. నమ్మకానికి నిదర్శనంగా గత 102 ఏళ్లుగా కర్నాటక బ్యాంక్ ప్రజలకు మంచి సేవలు అందిస్తోందన్నారు. తనకు ఈ బ్యాంకుతో 1996 నుంచి మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఇక్కడి సిబ్బంది కస్టమర్లకు ఎంతో విలువ ఇస్తుంటారని అన్నారు. విలువలతో కూడిన సేవలు అందిస్తూనే ప్రతి విషయాన్ని కస్టమర్లకు తెలియజేస్తూ వారి ఉన్నతికి పాటుపడుతుంటారన్నారు. నెల్లూరు బ్రాంచ్ పరిధిలో దాదాపు 30 వేల మంది కస్టమర్లు ఈ బ్యాంక్ సేవలు పొందుతున్నారని చెప్పారు. దేశంలో దాదాపు కోటిమందిని సేవలు అందిస్తోందని వివరించారు. కస్టమర్లకు ఇలాగే మరిన్ని సేవలు అందిస్తూ.. మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కర్ణాటక బ్యాంకు డిసిఎం సుబ్బరాము మాట్లాడుతూ 102 సంవత్సరాల వారసత్వం కలిగిన మరియు కస్టమర్ కేంద్రీకృత ప్రగతిశీల బ్యాంకు అని, కస్టమర్ల పట్ల విధానం నిజంగా వేగంగా, వారి అవసరాలకు తగినట్లుగా ఉంటుందన్నారు. బ్యాంక్ పురోగతిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాత్ర చాలా ఉందన్నారు. ఆయనకు బ్యాంకు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కస్టమర్ల నుంచి అదే మద్దతు కోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు. వారికి ఉత్తమ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కార్తీక్, సీనియర్ మేనేజర్ సంతోష్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1 అఖిల భారత యాదవ మహాసభ విస్తృత స్థాయి సమావేశం




**నెల్లూర, (రాజధాని వార్తలు):** అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని మార్చి 1న నెల్లూరు ఆమని గార్డెన్స్‌లో సాయంత్రం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి విరపు లలితా రామ్ తెలియజేశారు. నెల్లూరు బాలాజీ నగర్‌లోని కార్యాలయంలో వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో యాదవులందరినీ చైతన్యవంతం చేసి ఒక తాటిపైన నడిపించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక నిర్ణయించేందుకు ఈ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తమ సంఘ జాతీయ అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య యాదవ్ హాజరవుతారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా యాదవులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉడతా శైలజ యాదవ్, నగర మహిళా అధ్యక్షురాలు దువ్వూరు అరుణమ్మ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెయ్యాల పవన్, జిల్లా అధికార ప్రతినిధి సుబ్రమణ్యం, యువజన కార్యదర్శి శ్రీనివాస అఖిల్ యాదవ్, రాజేష్ ఉడతా వెంకట సుబ్బమ్మ, నందిని యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి వర్సిటీ లా పరీక్షా కేంద్రాల్లో వైస్ ఛాన్సలర్ ఆకస్మిక తనిఖీ




**నెల్లూర, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న లా (న్యాయశాస్త్ర) పరీక్షల నిర్వహణను వైస్ ఛాన్సలర్ (విసి) గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, పరీక్షల పారదర్శకత, క్రమశిక్షణ మరియు నాణ్యతా ప్రమాణాల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు.

**నిఘా నీడలో పరీక్షలు**

తనిఖీల్లో భాగంగా పరీక్షా హాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును విసి నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

**ముఖ్య ఆదేశాలు:**

మాల్‌ప్రాక్టీస్ నివారణ: కాపీయింగ్ వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

**సిబ్బంది నిబద్ధత:** పరీక్షా కేంద్రాల సిబ్బంది, ఇన్విజిలేటర్లు తమ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు.

చివరిగా ఆయన మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం యొక్క ప్రతిష్టను కాపాడే విధంగా పరీక్షల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా సాగాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, పరీక్షల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call

9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# భారతదేశంలో అభివృద్ధి చెందిన దేశంగా చూడాలన్నదే నా ఆశయం

**- ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్, టు టైమ్స్ సివిల్స్ ర్యాంకర్ బాలలత - అమలాపురం సర్ సివి రామన్ పాఠశాలలో విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయిన బాలలత**

**అమలాపురం, (రాజధాని వార్తలు):** భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా చూడాలనదే తన ఆశయమని ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ ఫార్మర్ డిప్యూటీ డైరెక్టర్, టు టైమ్స్ సివిల్స్ ర్యాంకర్ మల్లవరపు బాలలత అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సర్ సివి రామన్ పాఠశాలలో ఆమె గురువారం సందర్శించి విద్యార్థుల కెరీర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె ఒక ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్ అయినప్పటికీ ఆమె పట్టుదలతో ఐఏఎస్ ర్యాంకు రెండుసార్లు సాధించారు. మంచి ఉద్యోగంలో స్థిరపడే అవకాశం ఉన్నప్పటికీ తెలుగు రాష్ట్రాలలో వీల్ చైర్‌తో తిరుగుతూ మరింత మందిని ఐఏఎస్‌లుగా తీర్చిదిద్దాలన్నదే ఆమె లక్ష్యం.ఆమె నిరుపేద కుటుంబానికి చెందిన మల్లారపు బాలలత. సర్ సివి రామన్ పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కేరీర్‌పై కౌన్సిలింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. పరీక్షలలో అధిక మార్కులు సాధించేందుకు విద్యార్థులు అనుసరించాల్సి విధానాలను సూచించి విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఎలా తీర్చిదిద్దుకోవాలి అనే అంశాలపై ప్రసంగించారు. నూతనంగా వస్తున్న టెక్నాలజీని ఏవిధంగా అందిపుచ్చుకోవాలి వాటితో వచ్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను విద్యా ర్థులకు కూలంకుషంగా వివరించారు. విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను వెలికితీస్తే సర్ సివి రామన్ నుండి ఆణిముత్యాలు బయటకు వస్తారని పేర్కొన్నారు. ఉద్యోగాల



సృష్టికర్తలుగా నేటితరం విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా తమ ధనిక్ భారత్ విద్యా సంస్థ పనిచేస్తుందని ఆమె తెలిపారు. మన దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను చూడాలన్నది తన ఆశయమని దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా తాను విద్యార్థులకు కెరీర్ గైడన్స్ పట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నానని బాలలత అన్నారు. అనేక అంశాలపై విద్యార్థులతో ఆమె మాట్లాడి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాయడ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత అజయ్ విక్రమ్, సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణు గోపాలరావు, ప్రిన్సిపాల్ కేశవరావు పాఠశాల సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# గొనుగుంట్ల కోటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్న డొంకాడ రామకృష్ణ

**తాడేపల్లి, (రాజధాని వార్తలు):** తాడేపల్లిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ నూతన కార్యాలయం గురువారం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావును ఆయన ఛాంబర్ నందు బాధ్యతలు చేపట్టిన తరువాత విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ వక్తగా ఎంపికైన జాహ్నవి

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో విజయనగరంలోని గురజాడ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి "వక్త" పోటీల్లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అట్టాడ జాహ్నవి ప్రథమ స్థానంలో నిలిచింది. మండల స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా పోటీలకు జాహ్నవి ఎంపికైంది. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఈ నెల 28వ తేదీన గుంటూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి వక్త పోటీల్లో పాల్గొంటారని జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు గంద్రేటి లక్ష్మణరావు, గంద్రేటి అప్పలనాయుడు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. అలాగే అట్టాడ జాహ్నవిని ప్రధానోపాధ్యాయులు సి. హెచ్.



రమేష్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాలలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.

# ఎరువులు, అన్నదాత సుఖీభవపై సభ్యుల ధ్వజం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలంలోని రైతుల ఎదుర్కొంటున్నా సమస్యలైన యూరియా, అన్నదాత సుఖీభవ పథకాలపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజమెత్తారు. గురువారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తొలుత మండల వ్యవ సాయ అధికారి వి మురళి మాట్లాడుతూ రైతులకు సొసైటీల ద్వారా సరఫరా చేస్తున్న యూరియా బస్తాల వలన రైతులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. దీనిపై మండల వైస్ ప్రెసిడెంట్ పేర్ని రాయుడు మాట్లాడుతూ ఈ పద్ధతి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ గ్రామం నుంచి వేరే ప్రాంతం వెళ్లి ఎరువులు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. అన్నదాత సుఖీభవపై ఎంపీపి బొబ్బరాడ సత్తిబాబు మాట్లాడుతూ సగం రైతులకు అన్నదాత సుఖీభవ అందడం లేదని, దీనిపై వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. మండలంలో 14 వేల రైతాంగం ఉండగా మిగతా 7వేలు రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. రైతుల సమస్యలు పరిష్కారానికి గ్రీవెన్స్ పెట్టమని అడుగుతుండగా అగ్రికల్చర్ అధికారులు పట్టించుకోలేదని తక్షణం వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుని గ్రీవెన్స్ పెట్టే విధంగా చూడాలని ఎంపీపీ డిమాండ్ చేశారు. ఎంపిటిసి శివకుమార్ మాట్లాడుతూ వి కే రాయపురం కొత్తూరులో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ అందుబాటులో లేక యూరినల్స్ ఆరు బయట వేసుకోవాల్సి వస్తుందని, బాత్రూములకు టాయిలెట్స్‌కి తాళాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలం వైస్ ప్రెసిడెంట్ ములస శ్రీనివాస్ విద్యా హక్కు చట్టం కింద కార్పొరేట్ పాఠశాలలో సీట్లు ఇవ్వడం లేదని అన్నారు. మండలంలోని లక్ష్య, లిటిల్ వుడ్స్ ఢిల్లీ స్కూల్ మొదలగు పాఠశాలలో విద్యాహక్కు క్రింద పేద పిల్లలకు సీట్లు ఇవ్వడం లేదని, దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి తులసి, పి పుల్లయ్యలు తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కే.హిమా మహేశ్వరి తహసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, సొసైటీ ప్రెసిడెంట్లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan